క్లుప్తంగా

ఈక్రాప్ నమోదుకు ప్రత్యేక క్యాంపులు



ఈక్రాప్ నమోదును పరిశీలిస్తున్న జేడీ శ్రీధర్

గార:ఈక్రాప్ నమోదు కోసం గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని వ్యవసాయశాఖ జేడీ కె. శ్రీధర్ తెలిపారు. అంపోలు, శ్రీకూర్మం పంచాయతీల్లో శనివారం నిర్వహించిన క్యాంపులను సందర్శించారు. ఈకేవైసీ చేయించడం, రైతుల పొలం విస్తీర్ణం, సర్వే నంబర్లు సరి చూడాలని సిబ్బందికి సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో ఈ క్రాప్ నమోదు జరగాలన్నారు. అంపోలు పీఏసీఎస్‌లో జరుగుతున్న ఎరువుల అమ్మకాలను కూడా జేసీ పరిశీలించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఏడీఏ బగ్గు రజినీ, ఏవో డి.పద్మావతి, పీఏసీఎస్ సీఈవో కింజరాపు అచ్చెన్నాయుడు ఉన్నారు.

కుళాయి పనుల ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

గార: మండల కేంద్రంలోని గారలో ఇంటింటికి కుళాయిల ఏర్పాటు పనులను వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు శనివారం ప్రారంభించారు. జల్‌జీవన్ మిషన్ పథకం కింద రూ. 21.20 లక్షలతో పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఇంటికీ మంచినీరు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, జెడ్పీటీసీ సభ్యురాలు మార్పు సుజాత, సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్, ఎంపీటీసీ సభ్యుడు ఆరంగి రమణమూర్తి, పార్టీ నాయకులు మార్పు ధర్మారావు, సద్గుణ, బడగల జానకీరాం, అప్పన్న, పద్మలోచన పాల్గొన్నారు.

కామాక్షి పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాండురంగ వీధిలో ఉన్న కామాక్షిదేవి పీఠంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు వేదుల వెంకటరమణశర్మ, సూర్యనారాయణ శర్మలు శనివారం తెలిపారు. అమ్మవారికి నిత్యం విశేష ద్రవ్యములతో అభిషేకాలు, కుంకుమ పూజలు జరుగుతాయన్నారు.

నగరవీధులలో హరినామ సంకీర్తన



హరినామ సంకీర్తన చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కలెక్టర్ బంగ్లా వద్దగల కల్యాణ వేంకటేశ్వర స్వామికి శనివారం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో వీధులలో హరినామ సంకీర్తనలు జరిగాయి. అనంతరం ఆలయ అర్చకులు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తరశతనామాలచే భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. ఆలయ సభ్యులు మర్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జానకిరామ్

ఎచ్చెర్ల క్యాంపస్: సాంకేతిక విద్య చదవుతున్న విద్యార్థులు నైపుణ్యాలను ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.జానకిరామ్ అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక విద్యాశాఖ డిప్లమా కోర్సుల్లో అనేక మార్పులు చేసిందన్నారు. స్కిల్స్, పారిశ్రామిక అవసరాలు, ప్రయోగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇంజినీరింగ్‌తో సమాన వేతనాలతో డిప్లమా విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు అలరించారు. ఆమదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు, శ్రీకాకుళం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గురుగుబెల్లి దామోదర్ రావు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని ప్రజలకు వివరించండి

- మంత్రి ధర్మాన ప్రసాదరావు



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: గత ప్రభుత్వాల కంటే వైఎస్సార్ కాంగ్రెస్ సర్కార్ వలన కలిగిన లాభాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గారలో మండల పార్టీ అధ్యక్షుడు పీస గోవిందరాజులు ఆధ్వర్యంలో 'ఏపీకి వైఎస్ జగన్ ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ నాలుగన్నరేళ్లలో ప్రతి ఇంటికి కలిగిన లబ్ధిని తెలియజేయాలన్నారు. మన వాళ్ల అయినా వారికి ఇంకా అవగాహన రాలేదన్నారు. దీనిపై అందరూ దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని.. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సీఎం జగన్ రోజులో చాలా గంటలు పనిచేస్తున్నారని.. ఇంకా మెరుగైన సేవలు ఎలా చేయాలన్నదే నిత్యం ఆలోచన చేస్తుంటారన్నారు. వలంటీర్లకు ప్రతి ఇంటివద్ద మంచి గౌరవం ఉందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు చెట్టు, గట్టు, పుట్ట అని డబ్బులు తినేశారన్నారు. ఇప్పుడున్న ఆ నలుగురు గట్టిగా కష్టపడతారని, వాళ్ల ప్రభుత్వం వస్తే మరింత గట్టిగా తినేయ్యవచ్చని భావిస్తున్నారన్నారు. అదే మన ప్రభుత్వం ఏ కార్యకర్త, నాయకుడుగాని డబ్బులు తినలేదని, ఆ ప్రభుత్వం వస్తే రాక్షస పాలన జరుగుతుందన్నారు. తప్పు చేసి కూడా చంద్రబాబు ఏమి లేదని నటిస్తున్నాడన్నారు. స్కిల్ పేరు చెప్పి, విదేశాల్లో ఉన్న సీమెన్సు కంపెనీ అని ఒప్పందం అని చెప్పి, తీరా ఆ సంస్థ మేము ఒప్పందం చేయలేదు అని చెప్పారన్నారు. మన దేశంలోనే దొంగ కంపెనీ పెట్టి అక్కడి నుంచి చంద్రబాబు, లోకేష్ పీఏలకు డబ్బులు చేరాయన్నారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థలు విచారణ చేసి రాష్ట్రానికి చెప్పడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. సచివాలయ ఇన్‌చార్జిలు, కన్వీనర్లు, గృహసారథులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు కలిసికట్టుగా నవంబర్ నాలుగో తేదీ నుంచి నాలుగురోజుల పాటు కార్యక్రమం చేయాలన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్, జెడ్పీటీసీ సభ్యురాలు మార్పు సుజాతమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ ముంజేటి కృష్ణమూర్తి, సుగ్గు లక్ష్మీనరసింహాదేవి, అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణ, బి.లలిత, కొయ్యాన నాగభూషణం, గొండు జయరాం, మార్పు పృథ్వీరాజ్, సుంకాన సురేష్ పాల్గొన్నారు.



హాజరైన నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు

విద్యార్థులకు అభినందనలు



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

శ్రీకాకుళం రూరల్: సింగుపురం ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆటల పోటీల్లో ప్రతిభ చూపించి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు కె.తిరుమలదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14, 17 విభాగాల్లో బ్యాడ్మింటన్, ఫెన్సింగ్, జూడో, రెజింగ్, ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్టు పేర్కొన్నారు. విద్యార్థులను శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎల్.రవి, అనితశ్రీ పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

- తోనంగిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న రామ్ మనోహర్‌నాయుడు

గార: సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. తోనంగి పంచాయతీలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన ' గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడంతో పాటు లబ్దిదారులకు వర్తించిన పథకాలకు సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా..అర్హతే ప్రామాణికంగా పథకాలను వర్తింపజేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల సిఫార్సులకే ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, నాయకులు లక్ష్మణరెడ్డి, వమరవల్లి ఉదయభాస్కరరావు, సుగ్గు మధురెడ్డి, అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణ, మార్పు పృథ్వీరాజ్, యాళ్ల నారాయణమూర్తి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి భరోసా



ఎచ్చెర్ల క్యాంపస్: వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ఇంటింటా సర్వే నిర్వహించి రోగులను గుర్తించాలని, ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎస్.ఎం.పురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. గ్రామంలో అందిస్తున్న వైద్య సేవలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర సింహాచలం, సర్పంచ్ కోన సూర్యారావు, ఎంపీటీసీలు కింతల ఈశ్వరరావు, కూన ఈశ్వరమ్మ, నాయకులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

జి.సిగడాం: మండలంలోని నడిమివలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బత్తుల సన్యాసిరావు, సర్పంచ్‌లు బాలి సావిత్రమ్మ, కంది రమాదేవి, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ నిశ్చెల, వైద్యాధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

లావేరు: మండలంలోని బెజ్జిపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, పంచాయతీ అధికారి విశ్వేశ్వరరావు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు సూర్యనారాయణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం

రణస్థలం: మండలంలోని యర్రవరం గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరిశీలించారు. 250 మందికి వైద్య సేవలు అందించినట్లు రావాడ పీహెచ్‌సీ వైద్యులు ధర్మాన సుమన్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి భరోసా

గార: ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. కొర్లాం గ్రామంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. పోషకాహార కిట్లను అందజేశారు. సర్పంచ్ పీస శ్రీహరిరావు, ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎస్.ఎస్.వలసలో..

శ్రీకాకుళం రూరల్: మండలంలోని ఎస్.ఎస్.వలసలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగపు జిల్లా అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు హయాంలో జిల్లా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. 1023 మందికి వివిధ వైద్య పరీక్షలు చేసి మందులు అందించినట్టు పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు. ఎంపీపీ అంబటి నిర్మలా, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, స్థానిక సర్పంచ్ కంచు రమణమ్మ పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



జి.సిగడాం: నడిమివలసలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

మంచి వైద్యం అందించారు



దీర్ఘకాలికంగా అల్సర్, గ్యాస్ట్రిక్‌తో బాధపడుతున్నాను. మా గ్రామంలో ఏర్పాటు చేసి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి వెళ్లగా వైద్యులు పరీక్షించి మంచి మందులు అందించారు. ముఖ్యమంత్రి జగన్‌బాబు చాలాగా ఉండాలి.

– చీపురు లక్ష్మి, ఎస్ఎస్‌వలస, శ్రీకాకుళం రూరల్ మండలం



గార: పోషకాహార కిట్లను అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు



రణస్థలం: యర్రవరంలో కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



లావేరు: బెజ్జిపురంలో పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

పరామర్శ..



ఎచ్చెర్ల క్యాంపస్: కొత్తకోట కుటుంబాన్ని పరామర్శిస్తున్న స్పీకర్ దంపతులు

ఎచ్చెర్ల క్యాంపస్: కొత్తపేట గ్రామానికి చెందిన స్పీకర్ ఓఎస్‌డీ కొత్తకోట హేమసుందరరావు తల్లి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాం, సతీమణి వాణి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు స్పీకర్‌ను కలిశారు. నారాయణపురం కుడి కాలువ సాగునీటి సమస్య ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్కడి నుంచే నీటిపారుదలశాఖ ఎస్ఈ సుధాకర్‌తో స్పీకర్ ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు.



రణస్థలం: తహసీల్దార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

తహసీల్దార్ కుటుంబానికి..

రణస్థలం: రణస్థలం తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ తమ్ముడు, పాత్రికేయుడు చక్రధర్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమదాలవలస లక్ష్మీనగర్‌లో నివాసముంటున్న తహసీల్దార్ కుటుంబ సభ్యులను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జెడ్పీటీసీ టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెద్దరామునాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్లి వెంకటరెడ్డి, పార్టీ నాయకులు కిల్లారి రమణ, కార్యకర్తలు ఉన్నారు.

07 ఈటీఎల్ 27: ఎచ్చెర్ల క్యాంపస్: కొత్తకోట కుటుంబాన్ని పరామర్శిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు

ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు సన్మానం



ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

రణస్థలం: ఏపీ అంచనాల కమిటీ సభ్యుడిగా రెండోసారి ఎన్నికైన ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను జే.ఆర్.పురం వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం సన్మానించారు. పార్టీ నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, దన్నాన సీతారాం, పిన్నింటి సత్యంనాయుడు, టేకి బ్రహ్మాజీ, మింద్రాన రామారావు తదితరులు ఉన్నారు.

అభ్యంతరాల స్వీకరణ

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): శ్రీకాకుళం నగరంలోని కాకివీధి సమీపంలో సీబీ రోడ్డులో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ స్థలాన్ని నివాసిత వినియోగం నుంచి వాణిజ్యపరమైన వినియోగంగా మార్చుతున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్ల ఓబులేసు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విషయమై ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 22 సాయంత్రం 5గంటల లోపు లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 9949996083 నంబరును సంప్రదించాలని కోరారు.

అలరించిన సినీ సంగీత విభావరి

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక బాపూజీ కళామందిర్‌లో రంగస్థల కళాకారుల నెలవారీ సాంస్కృతిక విభాగం 288వ నెల కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రదర్శించిన సినీ సంగీత విభావరి ఆహూతులను అలరించింది. అదిగో నవలోకం, ఈమూగచూపేలా, చిరునవ్వుల తొలకరిలో, మనసా తుళ్లిపడకే, నాలోని రాగమీవే వంటి చక్కనైన గీతాలను కల్యాణం రామ్మోహన్‌రావు, నిక్కు అప్పన్న, బాబూరావు, ఎం.వి.కామేశ్వరరావు, హారికప్రసాదిని, తరుణిలు వీనులవిందుగా ఆలపించారు. ముందుగా జరిగిన సభలో డాక్టర్ కింజరాపు అమ్మన్నాయుడు, లయన్ బరాటం లక్ష్మణరావు, నిక్కు అప్పన్నలు చక్కనైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తు కళారంగాన్ని ప్రోత్సహిస్తున్న కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా పింఛన్లు, మహిళా కళాకారులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిట్టి వెంకటరావు, ఎల్.రామలింగస్వామి, పన్నాల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనపైనే దృష్టి పెట్టాలి



ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో డైరెక్టర్ జగదీశ్వరరావు, అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు వ్యక్తిగత లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగాలని శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు అన్నారు. చిలకపాలెంలోని ట్రిపుల్ ఐటీ బాయ్స్ క్యాంపస్‌లో శనివారం విద్యార్థులు ఫెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒత్తిడి లేని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందిస్తున్నట్లు చెప్పారు. ఆరేళ్ల సమీకృత ఇంజినీరింగ్ కోర్సు పూర్తిచేశాక, మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక ప్రగతి, జాబ్స్ స్కిల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ ఎల్.సుధాకర్ బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ కొర్ల మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా హ్యాండ్‌బాల్ జట్ల ఎంపికలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాస్థాయి జూనియర్స్ బాలురు, సీనియర్స్ మహిళల హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకరి కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్సీ శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానం వేదికగా మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఎంపికల ప్రక్రియ ప్రారంభమతాయని పేర్కొన్నారు. ఎంపికైన జట్లను ఈ నెల 13 నుంచి 15 వరకు వైఎస్సార్ కడప జిల్లా వేదికగా జరగనున్న ఏపీ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలురు, సీనియర్స్ మహిళల హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్-2023 పోటీలకు పంపిస్తామని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డుతో ఎంపికలకు హాజరై సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి, పీడీ ఈశ్వరరావు (సెల్: 94937 64447)ను సంప్రదించాలని కోరారు.

ఎస్ఈ దైవప్రసాద్‌కు వీడ్కోలు



దైవప్రసాద్‌ను సత్కరిస్తున్న ఉద్యోగులు

అరసవల్లి: విద్యుత్ శాఖ సర్కిల్ ఎస్ఈ ఎల్.దైవప్రసాద్ విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయంలో కమర్షియల్ జనరల్ మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా స్థానిక ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సనపల వెంకటరావు, చల్లా వెంకటేశ్వరరావు తదితర కార్యవర్గ సభ్యులు దైవప్రసాద్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు, విద్యుత్ ఉద్యోగులు చాలా మంచివారని..తనకు ఎంతగానో సహకరించారని గుర్తు చేసుకున్నారు.

విశ్రాంత హోంగార్డుకు చెక్ అందజేత



ఆదినారాయణకు చెక్ అందిస్తున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా హోంగార్డుల ఒక్కరోజు గౌరవ వేతనంగా సమకూర్చిన రూ. 4.21 లక్షల నగదు చెక్కును ఎస్పీ జి.ఆర్.రాధిక విశ్రాంత హోంగార్డు ఐ.ఆదినారాయణకు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం అందజేశారు. ఆదినారాయణ సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ కె.వి. నర్సింగరకావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం



మాట్లాడుతున్న శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ జ్ఞాన సువర్ణ రాజు

శ్రీకాకుళం అర్బన్: సమస్యను లోక్ అదాలత్లో తెలిపి శాశ్వత పరిష్కారం పొందాలని శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ జ్ఞాన సువర్ణ రాజు అన్నారు. శనివారం శ్రీకాకుళం ఆర్టీసీ ఒకటో డిపో గ్యారేజ్ ఆవరణలో రవాణా శాఖ అధికారులు, సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజా ప్రయోజన సేవల ద్వారా ప్రజలు ఎలా లబ్ధి పొందాలనేది వివరించారు. ఆర్టీసీలో సమస్యలపై ఆరాతీశారు. ఎటువంటి సమస్య ఉన్న శాశ్వత లోక్ అదాలత్‌ను సంప్రదించవచ్చన్నారు. ఈ కోర్టులో కేసు వేసేందుకు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కృష్ణవేణి, డిపో-1 మేనేజర్ కె.మాధవ, డిపో-2 మేనేజర్ శర్మ, ట్రాఫిక్, గ్యారేజ్ సూపర్‌వైజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు, టెక్నికల్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో ఉపాధి హామీ పనులు గుర్తింపు, పంచాయతీ నిధుల ఖర్చు అంశంపై శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఎంపీపీ మొదలవలస చింజీవి హాజరయ్యారు. కుటుంబానికి పనులు కల్పించటం, అవసరమైన మట్టి పను ల నిర్వహణకు ప్రణా ళిక రూపొందించాలన్నారు. సర్పంచ్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.